


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వద్దు

### ఆ విధానంతో దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం

సీట్ల సంఖ్య పెంచకుండానే పునర్విభజన చేయాలి

ఇందిర, వాజ్‌పేయి విధానాన్ని అనుసరించాలి

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర శాసనసభ విజ్ఞప్తి

అసెంబ్లీలో సీఎం తీర్మానం.. ఏకగ్రీవంగా ఆమోదం

జనాభా ఆధారంగా విభజిస్తే దక్షిణాది ప్రాతినిధ్యం 19 శాతానికి తగ్గుతుంది

అప్పుడు దక్షిణాది ప్రమేయం లేకుండా కేంద్రంలో ప్రభుత్వం

తెలంగాణ, ఏపీలో అసెంబ్లీ సీట్లు ఎందుకు పెంచరు? : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటు స్థానాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపట్టరాదంటూ సీఎం గురువారం శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. సీఎం ప్రసంగం అనంతరం ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు. తీర్మానంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, వాజ్‌పేయి జనాభా లెక్కన కాకుండా, ఉన్న 543 పార్లమెంటు సీట్లనే కొనసాగిస్తూ పునర్విభజన చేశారని గుర్తుచేశారు. అదే విధానాన్ని ఇప్పుడు కూడా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్‌పై పలు వివరాలను సీఎం సభ ముందుంచారు.

**సంప్రదింపుల తర్వాతే ముందుకెళ్లాలి**

ఎవరినీ సంప్రదించకుండా కేంద్రం ఇష్టారీతిగా డీలిమిటేషన్‌ను చేపట్టడం మంచిది కాదని సీఎం అన్నారు. 'లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (మిగతా 2వ పేజీలో)



### అసెంబ్లీలో సీఎం రేవంత్, కేటీఆర్ మధ్య మాటల తూటాలు

- ఆరోపణలు.. ప్రత్యారోపణలు.. సవాళ్లు..ప్రతి సవాళ్లు
- ద్రవ్య వినిమయ బిల్లుపై అట్టుడికిన అసెంబ్లీ

2లో



## భారతదేశం ధర్మశాల కాదు

విధ్వంసం సృష్టించడానికి వస్తే కఠినంగా వ్యవహరిస్తాం

లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ

ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025కి ఆమోదం

న్యూఢిల్లీ: భారతదేశం ధర్మశాల కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. దేశానికి ముప్పు కలిగించేవారు ఇక్కడికి వచ్చి తిష్ట వేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. విదేశాల నుంచి పర్యాటకులుగా లేదా విద్య, వైద్యం, వ్యాపారం, పరిశోధనల కోసం ఎవరైనా వస్తామంటే సాదరంగా ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కానీ, దేశంలో విధ్వంసం సృష్టించడానికి వచ్చేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. దేశంలోకి అక్రమంగా చొరబడేవారిపై కన్నేసి ఉంచుతామన్నారు. కీలకమైన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025 గురువారం లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రమాదకరమైన ఉద్దేశాలతో దేశానికి వచ్చేవారిని కచ్చితంగా అడ్డుకుంటామని తెలిపారు. అందరికీ ఆశ్రయం ఇవ్వడానికి ఇది ధర్మశాల కాదన్నారు. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన వారిని అనుమతించబోమన్నారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా మారడానికి వచ్చేవారిని స్వాగతిస్తామన్నారు. ప్రతిపాదిత ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టంతో దేశ భద్రత మరింత పటిష్టంగా మారుతుందని అమిత్ షా వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థకు, వ్యాపార (మిగతా 2వ పేజీలో)

## కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ వర్సెస్ కేటీఆర్

రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న కేటీఆర్

కాళేశ్వరంను కూలేశ్వరమని మంత్రులు అనడం సరికాదని వ్యాఖ్య

గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే నీటిని ఇవ్వవచ్చన్న రేవంత్



కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును 'కూలేశ్వరం' అంటూ మంత్రులు మాట్లాడటం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలోచన లేకుండా భారీ ప్రాజెక్టును 'కూలేశ్వరం' అని సంబోధించవద్దని కేటీఆర్ హితవు పలికారు. కాళేశ్వరం కూలిపోయిందని చెబుతున్న ముఖ్యమంత్రే, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్?కు నీరు తెస్తానని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి అపరిచితుడిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలిపోతే కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, బస్వాపూర్ ప్రాజెక్టులు కూడా ఉండవని ఆయన స్పష్టం చేశారు. రైతులను పట్టించుకోవడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా గోదావరి జలాలను వినియోగించే అవకాశం ఉందని ఆయన తేల్చి చెప్పారు. కమీషన్లు, ఫామ్ హౌస్‌ల కోసమే రీడిజైన్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును (మిగతా 2వ పేజీలో)



## కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన

వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య

కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు

ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన



## దేవాదుల ప్రారంభం



## కృష్ణాజలాలు, కాళేశ్వరంపై వాదోపవాదాలు

## భూముల అమ్మకాలను ఆపండి



కంచ గచ్చిబౌలి.. హైదరాబాద్‌కు ఆక్సిజన్ వనరు

పచ్చని చెట్లు, వైవిధ్య జీవ జాతుల నిలయం

అక్కడ కాంక్రీట్ జంగిల్ వస్తే నగరానికి ముప్పు

ఆ స్థలం వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

## డీసీసీలే పార్టీకి ఫ్రంట్ వారియర్స్

మీరు దూతలు కాదు.. పార్టీకి రక్షణ రేఖలు

బలహీన వర్గాలపై దాడుల నిర్మూలనకే కుల గణన.. డీసీసీ అధ్యక్షుల భేటీలో ఖర్గే

కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షులే పునాది: రాహుల్

తెలంగాణ, ఏపీ సహా 13 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల డీసీసీల సమావేశం



న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్షులే ఫ్రంట్ వారియర్స్ అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. డీసీసీ అధ్యక్షులు అంటే పార్టీకి దూతలు కాదని, రక్షణ రేఖలని చెప్పారు. గురువారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 13 రాష్ట్రాలు, మూడు (మిగతా 2వ పేజీలో)

# సొంత ఖర్చులతో అనిత యాదవ్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా





బాలాపూర్, వార్త మిర్రర్ : భావితరాలకు అభివృద్ధి బాటలు వేస్తూ అన్ని వర్గాలతో మమేకమై సమభావంతో ముందుకు వెళుతున్న రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని ఆదర్శంగా తీసుకొని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత యాదవ్ స్వంత ఖర్చులతో ముస్లిం మైనారిటీ మహిళలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లేలగూడ 16వ వార్డు డివిజన్ పాశ్ కాలనీ మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్ , సిద్దాల పద్మా అంజయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్ , మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి , బోమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ , జ్ఞానేశ్వర్ చారి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి గీత , మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మాజీ ఎంపీటీసీ జాటవత్ శ్రీనివాస్ నాయక్ , మహిళా అధ్యక్షురాలు జమాల్ పుర్ సునిత, సినియర్ మహిళా నాయకురాలు నిర్మలా రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ సోషియల్ మీడియా నాయకుడు వీరు రెడ్డి, నాయకులు దండు మహేందర్ , మామిడి సుదర్శన్ రెడ్డి , బలరామ్, సత్యం, వెంకటేశ్ కుర్మ , ముస్లిం మత పెద్దలు మహ్మద్ ఆలీ, గుంషావళి, గులామ్ మహ్మద్, మాహీద్ , బషీరాబి, శాయరా, ముస్లిం సోదరులు, సోదరీమణులు, నాయకులు పాల్గొన్నారు.






# లార్డ్స్ పాఠశాలలో వైభవంగా "క్రీడో" కార్యక్రమం

బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ లోని లార్డ్స్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థుల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని జరుపుకున్నారు. "క్రీడో" ఆధ్వర్యంలో జరిగిన " పేరెంట్స్ ఎంగేజ్ మెంట్ ప్రోగ్రాం " లో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చైర్మన్, బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని, అట్టి విద్యను మరచిపోవడం జరగదని, అందుకే లార్డ్స్ విద్యా సంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని(క్రీడో ) అవలంభిస్తుందని తెలియజేసారు. పేరెంట్స్ మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాల లో నేర్పే చదువును చూస్తే ,పిల్లల భవిష్యత్ మీద సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ సంతోష్, ఇంచార్జి రేఖసాగర్ , ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి.




## యాదాద్రి జిల్లా కేంద్రీయ విశ్వవిద్యాలయంలో

# సత్తా చాటిన గిరిజన విద్య కుసుమం!

**మెగావత్ రచనని అభినందించిన ప్రిన్సిపాల్ చంద్రమౌళి**









యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : భువనగిరి మండలం ఆకుతోట భావి తండా గ్రామపంచాయతీ పరిధిలోని కాండ్లకుంటతండా కు చెందిన మెగావత్ నరసింహ-శారద కూతురు రచన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని 6 వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించి సంచలనం సృష్టించిన రచన, గిరిజన నిరుపేద కుటుంబంలో పుట్టిన రచన పేదరికం ప్రతిభకు అడ్డం కాదని తన ప్రతిభను నిరూపించింది. కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ చంద్రమౌళి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని బాలిక రచన అందుకుంది. తండ్రి మెగావత్ నరసింహ మాట్లాడుతూ నా కూతురు రచన చిన్నప్పటినుంచి చదువులో ముందు వరుసలో ఉంటుందని తెలిపారు, మాది నిరుపేద కుటుంబం అయిన నా కూతుర్ని ఉన్నత చదువులు చదివిస్తానని తెలిపారు, మన పిల్లలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని విద్యనందిస్తే వాళ్లు ఉన్నతులుగా పుట్టిన ఊరుకు తల్లిదండ్రులకు పేరు తీసుకువస్తారని తెలిపారు మెగావత్ నరసింహ

# భారతదేశం ధర్మశాల కాదు

(మొదటి పేజీ తరువాయి)

రంగానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మన దేశాన్ని సందర్శించే ప్రతి ఒక్కరి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఈ చట్టం అవసరమని తెలియజేశారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదార్లను ముద్దు చేస్తోందని అమిత్ షా ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. బెంగాల్ ప్రభుత్వం భూమిని అప్పగించకపోవడం వల్ల భారత్%-%బంగ్లాదేశ్ సరిహద్దులో 450 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం నిలిచిపోయిందని చెప్పారు. అక్కడ కంచె నిర్మించడానికి ప్రయత్నాలు జరిగినప్పుడల్లా తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు అలజడి సృష్టిస్తున్నారని, మతపరమైన నినాదాలు చేస్తున్నారని విమర్శించారు. చొరబాటుదార్లపై తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేమాభిమానాలు ప్రదర్శిస్తుండడం వల్లే కంచె నిర్మాణం పెండింగ్‌లో ఉండిపోయిందని అన్నారు.



# పెంచిన ఇంటి పన్నులను తక్షణమే తగ్గించాలి

**కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేసిన తాజా మాజీ కార్పొరేటర్లు**

**ఉన్నతాధికారుల దృష్టికి ఇప్పటికే తీసుకువెళ్లిన స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి... స్పందించిన సి డి ఎం ఏ కార్యాలయ అధికారులు**

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పనులను తగ్గించాలని కోరుతూ కమిషనర్ శ్రీ జ్ఞానేశ్వర్ ను తాజా మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్పొరేషన్ లో ఇటీవల పెంచిన అధికశాతం ఇంటి టాక్స్ లను తగ్గించాలని కోరిన వారు, గతంలో ఉన్న ఇంటి పన్నులతో పోలిస్తే అధిక శాతం పెరిగాయాన్నారు. మీర్ పేట్ మున్సిపల్ పక్కనున్నటువంటి జిహెచ్ఎంసి పరిధిలో , బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కంటే మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అధికంగా ఇంటి టాక్స్ ఉండడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ అధిక భారాన్ని మోయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కాబట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ ఇంటి టాక్స్ లను తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ ను తాజా మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్ లు కోరారు. అదేవిధంగా ఇటీవల మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చొరవతో ఇప్పటివరకు ఉన్న పాత బకాయిలకు విధించిన వడ్డీలో వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీంలో 90% మాఫి ఇవ్వడం ఇప్పటికే వడ్డీ చెల్లించిన వారికి రాబోయే సంవత్సరం పన్నులో అడ్జస్ట్ చేయడానికి ఆదేశాలను సి డి ఎం ఎ కార్యాలయ అధికారులు ఈరోజే జారీ చేయడానికి, ప్రత్యేక శ్రద్ధ చూపించినందుకు సబితా ఇంద్రా రెడ్డి కి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల తరుపున తాజా మాజీ కార్పొరేటర్లు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా ఇట్టి పెరిగిన ఇంటి టాక్స్ ల విషయంలో ఉన్నతాధికారులకు లేఖలు రాయడం జరిగిందన్నారు. త్వరలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి స్వంత గృహ నివాసితులకు ఊరట లభిస్తుందని తాజా మాజీ కార్పొరేటర్లు తెలిపారు.

# భూముల అమ్మకాలను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలోని 400ఎకరాల ప్రభుత్వ భూమి వేలం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి గురువారం లేఖ రాశారు. అదే విధంగా గురువారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. ఆ భూమి అటవీ శాఖ పరిధిలోకి రానప్పటికీ.. పచ్చని చెట్లు, వైవిధ్యమైన జీవజాతులతో నగరానికి ఊపిరులూదే ఆక్సిజన్ వనరుగా ఉందని.. అలాంటి చోటును కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే పర్యావరణానికి, హైదరాబాద్‌కు భారీ ముప్పు చేకూరే అవకాశం ఉందన్నారు. "మనం బతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములను అమ్మొద్దు. అదే జరిగితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం విద్యాలయాలు, ఆస్పత్రుల వంటివి నిర్మించాలంటే కష్టమవుతుంది. చివరకు శ్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది" అని రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అన్న మాటలను కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. "కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న భూమికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో 734 వృక్ష జాతులు, నెమళ్లు సహా 220 పక్షి జాతులు, వలస పక్షులు, మచ్చల జింకలు, కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండచిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య జీవజాతులన్నాయి. సహజ సిద్ధంగా ఏర్పడి రాళ్ల అమరికలెన్నో ఉన్నాయని అనేక మంది ప్రముఖులు చెబుతున్నారు" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న భారతీయ నక్షత్ర తాబేళ్లకు, వాటి ఆవాసాలకు ముప్పు పొంచి ఉండటం ఆందోళనకరమని కిషన్‌రెడ్డి అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం-1972 ప్రకారం భారతీయ నక్షత్ర తాబేళ్లు సంరక్షించవలసిన జీవజాతుల కిందకు వస్తాయని, ఈ చట్టం కింద ఆయా జీవజాతులను, వాటి ఆవాసాలను సంరక్షించాలని కోరారు. వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న 400 ఎకరాల భూమిని, దానిని ఆనుకుని ఉన్న 800 ఎకరాల స్థలాన్ని కలిపి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. హైదరాబాద్‌లో ఆట స్థలాలు, పార్కులు, పర్యావరణ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని.. భవిష్యత్తు తరాల కోసం కొంతయినా ఈ ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కిషన్‌రెడ్డి అన్నారు.

## గంజాయిరాజ్, లిక్కర్‌రాణీ.. అని అన్నామా?

హైదరాబాద్: ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో నిందిచడాన్ని బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ధ్వజమెత్తారు. 'ప్రభుత్వాన్ని బయటి వ్యక్తులు ఏదో అంటున్నారని అసెంబ్లీలో మీరు అనడం విడ్డూరంగా ఉంది. మిమ్మల్ని కూడా బయట గంజాయిరాజ్, లిక్కర్‌రాణీ అని అంటున్నారు. మేమేనాడైనా అలా విమర్శించామా?' అని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి భట్టి ప్రశ్నించారు. తాను యాదృచ్ఛికంగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని కాదని, అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశ్యంతో వచ్చానని భట్టి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా సంక్షేమం కోసం నిధులు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయలేదని తెలిపారు. గతంలో రాబడి, వ్యయాలకు పొంతన లేకుండా బడ్జెట్‌ను రూపొందించేవారని, నిధులు కూడా ఖర్చు చేసేవారు కాదని చెప్పారు. తమ ప్రభుత్వం వాస్తవానికి దగ్గరగా ఉన్న బడ్జెట్‌నే ప్రవేశపెట్టిందని తెలిపారు. గత ప్రభుత్వం వివిధ పనులు చేయించుకొని రూ.1,60,000 కోట్ల బిల్లులను బకాయి పెడితే తమ ప్రభుత్వం వాటిని చెల్లిస్తోందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన రూ.50,000 కోట్లను (క్యారీఫార్వర్డ్ నిధులను చేర్చి) కూడా వారి అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించారు.





## గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందాలన్నదే బిజెపి లక్ష్యం

### - ఎంపీ నిధులతో పలు కార్యక్రమాలు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ మార్చ్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ నిధుల ద్వారా 5 లక్షలు ఊర్కొండ మండల కి సిసి రోడ్ల నిర్మాణానికి మరియు 2 లక్షలు, మొత్తం 7 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత కొంత కాలం నుండి ఎన్నో పార్టీల ఎంపీలు గెలిచారు కానీ హైదరాబాదు ఢిల్లీకే పరిమితమయ్యారు. ఎంపీ అంటే గ్రామాలను అభివృద్ధి చేసే పతంలో నడిపించే విధంగా మన అరుణమ్మ మనకు ఎంపీ కావడం మన అదృష్టం రానున్న రోజుల్లో కూడా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసి అభివృద్ధి పథంలో గ్రామాలను ఉంచేలా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్,మండల నాయకులు ఆంజనేయులు, మాజీ సర్పంచులు,మాజీ వార్డు మెంబర్లు ధర్మేందర్ రెడ్డి, శివయ్య,లక్ష్మణ్ కుమార్ గౌడ్, సందీప్ కుమార్,బండి మల్లేష్, కొమ్ము శ్రీను,రాచకొండ గోపి, ఆంజనేయులు,సంఘపగౌడ్, జగదీష్ గౌడ్,హరీష్,అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయులు సైదాన్ కు గౌరవ డాక్టరేట్

### సైదాన్ ను అభినందించిన సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయ బృందం

రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో గల సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు డి. సైదాన్ కు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో "ఎన్ ఏఫిసియంట్ బ్రెయిన్ ట్యూమర్ క్లాసిఫికేషన్ ఫ్రమ్ ఎం ఆర్ ఐ ఇమేజెస్ యూసింగ్ డీప్ లెర్నింగ్ మోడల్స్" అనే అంశం పై రిటైర్డ్ ప్రొఫెసర్ పి. ప్రేమచంద్ మరియు సి ఎస్ ఈ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ పి.వి. సుధ ఆధ్వర్యం లో ప్రయోగాత్మక పరిశీలన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి అందజేశారు,విశ్వ విద్యాలయం అధికారులు సమగ్ర పరిశీలన చేసి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ మారగోని వెంకటేశం మరియు ఇతర డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి లు,డైరెక్టర్లు,తోటి అధ్యాపకులు సైదాన్ ను అభినందించారు. సైదాన్ మాట్లాడుతూ డాక్టరేట్ పొందడం ఆనందంగా ఉందని మరియు పొందేందుకు సహకరించిన సిద్ధార్థ యాజమాన్యానికి,ప్రిన్సిపాల్ కి తోటి ఉపాధ్యాయులకి మిత్రులకు మరియు కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా -సామల అఖిల్ చారి

రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి



జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా– సామల అఖిల్ చారి ఎన్నిక ఈ సందర్భంగా సామల అఖిల్ చారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న మా పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వరు మల్లికార్జున, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు, రంగారెడ్డి జిల్లాలో చేతి వృత్తుదారులను ఏకం చేసి, పార్టీని బలోపేతం చేస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను రంగారెడ్డి జిల్లాలో గెలుస్తామని తెలిపారు సామల అఖిల్ చారి



## బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడుతాం.

కల్వకుర్తి మార్చ్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:– తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీల రాజ్యమే అని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజు నేత అన్నారు. ఇన్ని సంవత్సరాలలో విద్యా ఉద్యోగ ఆర్థికంగా రాజకీయాలలో అనగదొక్కబడిన బీసీలను జాగృతం చేస్తామని బీసీలపై కుట్రలు చేస్తే తిరగబడతామని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం 56% ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో సమానమైన వాటా ఇచ్చేవరకు కొట్లాడుతామని దానికోసం అన్ని విద్యార్థి, యువజన, కుల, ఉద్యోగ సంఘాలను, ఉద్యమకారులను కలుపుకొని పోరాటాలు చేస్తామని అన్నారు. బీసీలంతా ఉన్నతమైన చదువులు చదువుకునేందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు ప్రభుత్వం అందించాలని విద్యార్థులకు మంచి విద్య ద్వారా మంచి ఉద్యోగం, ఉద్యోగం ద్వారా ఉపాధి తద్వారా రాజకీయ రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు. బీసీ సంఘాలన్నీ కలిసికట్టుగా ప్రభుత్వం మీద పోరాడినప్పుడే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి అని రాజు నేత అన్నారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిపై ఎమ్మెల్యే అసత్య ప్రచారం

### -రాళ్లగూడం రామకృష్ణారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..మార్చి : 27 ...

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. "ఎస్ఎన్‌డీపీ నాలా పూర్తయింది, నాదర్గుల్‌లో మాత్రమే కొంత భాగం మిగిలి ఉంది" అని చేసిన ప్రకటన పూర్తిగా అసత్యం. అని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులురాళ్లగూడం రామకృష్ణారెడ్డి ఈ విషయంపై ఘాటుగా స్పందిస్తూ, ఎస్ఎన్‌డీపీ నాలా పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. లి పెద్దబావి, మల్లారెడ్డి గార్డెన్ పక్కన ఉన్న నాలా ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉంది ఈ నాలా పనులు ఎందుకు నిలిచిపోయాయి? నాలా కబ్జా గురి కావడాన్ని నిరోధించేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. శివ సాయి నగర్ కాలనీ ప్రజలు డ్రైనేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనిగతంలో ఎన్నికల ముందు "20 లక్షల రూపాయలు మంజూరు చేశాం" అంటూ శిలాఫలకం పెట్టి ప్రజలను మోసం చేశారు. ఓట్ల కోసం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? నిధులు మంజూరు చేసామని చెప్పి పనులు ఎందుకు పూర్తి చేయలేదు? బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలాలు, రహదారులు, పార్కుల స్థలాలు అక్రమ కబ్జాలకు గురవుతున్నాయి. ఎందుకు ఇప్పటివరకు దీనిపై చర్యలు తీసుకోలేదు? ఎమ్మెల్యే అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎస్ఎన్‌డీపీ నాలా పూర్తయిందన్న వాదన పచ్చి అబద్ధం. ప్రజలను మోసం చేయడం మానేయాలి. బడంగ్పేట్



ప్రజలు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారు, కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణం పూర్తి చేయాలి. రహదారులు, పార్కులు, నాలాల కబ్జాలకు ముగింపు పలకాలి. లేకపోతే దీన్ని పెద్ద ఉద్యమంగా మార్చి ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తాం! ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, లేకపోతే దీని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం" అని హెచ్చరించారు. లి ఈ కార్యక్రమంలో ఎ సైదులు, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి పనులు చేసిన సర్పంచులని అరెస్టు చేసుడు .. సిగ్గుచేటు

### రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు.. సుర్వి యాదయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

గ్రామ సర్పంచులు గా గ్రామ అభివృద్ధికి అప్పు సొప్పు చేసి ఊరిని బాగు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా అడుగడునా ప్రతి రోజు అరెస్టులు చేసి అవమానించడం ఇదెక్కడి ప్రజాపాలన అడ్డమైన పథకాలు పెట్టి ప్రజల శ్రమ రక్తం పన్నుల రూపం లో కట్టించుకొని వాటిని అధికారికంగా ఓట్లు కొనుటకు మీ ఇష్టం వచ్చిన దగ్గర పథకాలు అమలు చేసి మిగతావారికి మొండి చేయి చూపడం ముమ్మాటికీ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలని తుంగలో తొక్కడమే. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల బిల్లులు ఆపేయడం ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధం అన్నారు.రాష్ట్రానికీ నిధులకొరకు వారానికోసారి ఢిల్లీ వెళ్తున్న మీరు అదే స్పూర్తితో సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి గత పదహారు నెలలుగా చెప్పులరిగేలా తిరుగుతున్న తెలంగాణ మొత్తం 12769 సర్పంచుల బిల్లుల్ని ఎందుకు ఇవ్వలేకపోతున్నారు మీకొక నీతి సర్పంచులకో నీతియా మీ కొడంగల్ కి వేల కోట్లు కేటాయించుకున్నారు కానీ రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న 12769 సర్పంచులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు.గత పదహారు నెలలుగా లక్షన్నర కోట్ల అప్పుచేసినారు కానీ రాష్ట్ర సర్పంచుల బిల్లులు ఆపేయడం మాత్రం.. వంద శాతం అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరచడమే. ప్రైవేట్ కాంట్రాక్టర్ ల బిల్లులు నలభై వేల కోట్లు చెల్లించిన మీరు సర్పంచుల బిల్స్ ఆపడం మాత్రం సిగ్గుచేటు అన్నారు



## దిండి లక్ష్మయ్య సగర దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సగర సంఘం నాయకులు

### దిండి లక్ష్మయ్య సగర మృతి బాధాకరం.. ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి అంజయ్యనగర్ సగర సంఘం గౌరవ సలహాదారులు మరియు గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఉపాధ్యక్షులు కీ,శే దిండి లక్ష్మయ్య సగర చిత్రపటానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ నివాళు లర్పించిన.రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర,రంజిత్ సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, యువజన సంఘం అధ్యక్షులు ఎరంశెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌని మన్యంకొండ సగర, మాజీ గౌరవ సలహాదారులు మోడల ఆంజనేయులు సగర, ప్రాంతీయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు...



## యువత స్ఫూర్తి

### - ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ అందజేత

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :చిన్న వయసులోనే పెద్ద మనసుతో పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు తెలిపారు. టెక్ మహీంద్రా లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులు కు రాబోయే విద్యా సంవత్సరానికి ముందస్తు గా నోటు బుక్స్ అందజేయాలని సంకల్పం తో మాదాపూర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే 200 మంది విద్యార్థులు కు ప్రత్యూష ఆమె మిత్రులు కల్సి బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు, ఉపాద్యాయులు పాల్గొనీ యువ దాతలను అభినందించినట్లు మోహన్ రావు తెలిపారు.



## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డికి ఆహ్వానం

### ఆహ్వాన పత్రికను అందజేసిన విగ్రహ కమిటీ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ని ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు

### గ్రామాల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఉన్నందున పోలీస్ ఏర్పాటు చేయాలని పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

వార్త మిర్రర్ ప్రతినిధి చిలువేరు జంగయ్య మార్చి 26 :( వార్త మిర్రర్ )

భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ డిసిపి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హొటల్ స్వర్ణ గిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు సమా వేశం లో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి వెంకటేష్, ఎడ్ల మహాలింగం, శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్, వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు



## ఫీల్డ్ అసిస్టెంట్ దంపతులను ఆశీర్వదించిన ఎంపీడీవో

మందమర్రి మార్చి 27: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఈద లింగయ్య - పద్మ దంపతులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ ఆశీర్వదించారు. ఫీల్డ్ అసిస్టెంట్ దంపతుల 30వ పెళ్లిరోజు వేడుకలను గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఘనంగా నిర్వహిం చారు. కేకును కోసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ లింగయ్య-పద్మ దంపతులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. మరిన్ని పెళ్లి రోజు వేడుకలు జరుపుకొని ఆదర్శ దంపతు లుగా కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి, ఉపాధి హామీ పథకం టిఏలు కుమార్, రాయమల్లు, తిరుమల గౌడ్, ఈసి మధు, సిఓ లు సాగర్, శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం మండల అధ్యక్షులు శెట్టి సత్యనారా యణ, ఫీల్డ్ అసిస్టెంట్లు శంకరయ్య, రాజేందర్, బాబురావు, లు పాల్గొన్నారు



## సింజెంటా కంపెనీ వారి ఆధ్వర్యంలో మామిడి రైతుల అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 27

జగిత్యాల రాయికల్ మండలం రామాజీపేట గ్రామములో శ్రీ సాయి గణేష్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఆధ్వర్యంలో సింజెంటా కంపెనీ వారి ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ మృదుల మాట్లాడుతూ గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మామిడి తోటలో ఆశించిన దిగుబడి రావడం లేదని దీనికి గాను కంపెనీ వారు జూన్, జూలై మాసాల నుండి చేయవలసిన పనులు మరియు ఏ నెలలలో ఎటువంటి పోషకాలు మొక్కకి అందించాలి, కొమ్మ కత్తిరింపులో చేయవలసిన మేళకువలు, పూత పిందె సమయములో వ్యాధి దశను ముందుగానే పసిగట్టి దానికి సంబందించిన పిచికారి పనులు సరైన సమయం లోపల ఉండే విదముగ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే సదరు రైతుల నుండి వివిద రకాల సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వాటి రక్షణకై తగు చర్యలు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్లు రాజావీర్, గంగాధర్ కంపెనీ ప్రతినిధులు టెరిటరీ మేనేజర్ అశోక్ మరియు ఎండిఓ నరేందర్, శ్రీనివాస్, రైతులు ప్రభాస్, రాజేశ్వరరావు, రామ్ రెడ్డి, అర్జున్, నరసయ్య, లింగారెడ్డి తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఎన్.ఆర్.ఐ కుటుంబానికి ఎల్లాల శ్రీనన్న సేవాసమితి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 27

దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి తరపున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ నాయకుడు జైత నారాయణ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. జైత నారాయణ గత 32 సంవత్సరాలుగా దుబాయ్ లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారు. మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరం వారి యొక్క కుటుంబానికి మనమందరం భరోసాగా ఉండాలి. ఇందులో భాగంగానే బుధవారం రోజు మన డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి సామాజికవేత్త వాళ్ళ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా నిలిచారు. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జైత నారాయణ నుండి లబ్ధి పొందిన వారు, అలాగే అతని నుండి డబ్బులు తీసుకున్న వారు డబ్బులు చెల్లించాలని ఈ యొక్క సందర్భంగా వేడుకోవడం జరిగింది. జైత నారాయణ మన మధ్య లేక పోవడం నిజంగా చాలా దురదృష్టకరం అతని కుటుంబాన్ని కచ్చితంగా ఆదుకోవాలి. ప్రభుత్వం ఆదుకోవాలని కూడా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎల్లాల శ్రీనన్న సేవా సమితి సభ్యులు నేరెళ్ల శ్రీనివాస్, చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. దుబాయ్ నుండి మా సేవా సమితి సభ్యులు తమ తమ స్తోమతబట్టి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అందించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## బిసి నేతచే ముస్లిం పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

మిర్యాలగూడ మార్చి 27:-( వార్త మిర్రర్) మారం నాగభూషణం జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాలు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జ్యోతిబాపూలే భవనంలో రంజాన్ మాసం సందర్భంగా మారం నాగభూషణం తండ్రి జ్ఞాపకార్థంగా గురువారం నిర్వహించారు. వారి తరపున సేవా కార్యక్రమాలు తల్లి మారం రరామ్ బాయమ్మ బిసి నేత మారం శ్రీనివాస్ విద్యుత్ శాఖలో ఉద్యోగం చేసుకుంటూ కొద్దిపాటి సమయంలో నిత్యం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు ముస్లిం నిరుపేదలైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్లు బీసీ భవన్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, సీనియర్ జర్నలిస్టు హమీద్, ఆలిండియా కిసాన్ సభ నాయకులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది మారం శ్రీనివాస్ ఇలా పేదలకు రంజాన్ కిట్లు అందించి మతసామరస్యాని చాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హాఫీజ్ పాల్గొన్నారు.



## తెలంగాణ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిపిన చిలుక మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్, 27 మార్చి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని గురువారం సాయంత్రం అసెంబ్లీ లోని సిఎం ఛాంబర్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి కోహెడ లో ఏర్పాటు చేయబోయే నూతన మార్కెట్ పై గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత ఉన్నత అధికారులను పిలిచి కోహెడ మార్కెట్ కి సంబంధించిన పరిపాలన అనుమతులు వేగవంతం చేయాలని త్వరలో ఇట్టి ప్రాజెక్ట్ పైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను వెంటనే ఆదేశాలు ఇచ్చారు..కోహెడ లో ఏర్పాటు చేయబోయే సమీకృత మార్కెట్ దేశంలో నే ఆదర్శంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి...రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు...సిఎం ఓఎస్డీ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాలది యాక్షిడెంట్ కాదు ముమ్మాటికి హత్యగా బావిస్తున్నాం.

### పాస్టర్లకు రక్షణగా ప్రవీణ్ పగడాల చట్టం తీసుకురావాలి బిబిఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 27... ఇటీవల పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సభలకు విజయవాడ నుండి రాజమండ్రి కి వెళుతున్న సమయంలో రాజమండ్రిలో 24 వ తేదీన రాత్రి సమయంలో హత్య చేసి రోడ్డు పక్కన మృత దేహాన్ని పడేసిన బాధాకరమైన సంఘటనను ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ సందర్భంగా డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ రాజమండ్రిలోని రోడ్డు పక్కన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృత దేహం మీద బైక్ పడేసి ఉంది, మొహం మీద మొత్తం గాయాలు ఉన్నాయి,బైక్ సీట్ మీద రక్తపు మరకలు ఉన్నాయి. అలాగే పక్కనే చెక్కమీద రక్తపు మరకలు ఉన్నాయి. ఈ సంఘటన యాక్సిడెంట్ అయినట్టు కనిపించడం లేదు కొంతమంది దుండగులు కావాలనే ప్రవీణ్ పథకం ప్రకారం ప్రయాణిస్తున్న సమయంలో హత్య చేసి రోడ్డు పక్కన పడేసి వెళ్లారు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులో భాగంగా.. మనిషిని మనిషిగా చూడండి,ప్రేమించండి,మతాల కన్నా మానవత్వం మిన్న, మనిషి వర్ధిల్లాలి, ప్రేమ వర్ధిల్లాలి, జ్ఞానం వర్ధిల్లాలి, సమానత్వ పునాదుల మీద విలువలతో వ్యవస్థ నిర్మాణం కావాలి అని,వ్యవస్థ మార్పు కోసం అనునిత్యం కృషి చేస్తూ, అనేక సభల్లో తన ఉపన్యాసాలతో ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్న మానవతవాది,యువ మేధావిపాస్టర్ ప్రవీణ్ పగడాలని హత్య చేయడం అంటే భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే. పాస్టర్ ప్రవీణ్



పగడాల ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య ఘటనను హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. సి.బి.ఐ ఎంక్వయిరీ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి. పాస్టర్లకు రక్షణగా ప్రవీణ్ పగడాల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,ఎం.ఎస్.ఎస్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,ఓయూ జేఏసీ అధ్యక్షులు జోగు నరేందర్, డి.బి.ఎస్.ఏ నాయకులు మహిపాల్, రవీందర్, కిరణ్,ప్రశాంత్, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు సొందే ఆన్సర్, అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యుడిగా డా"కంకల ఏలేందర్ కురుమ...



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 27....తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మూటకొండూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,కురుమ ముద్దుబిడ్డ డాక్టర్ కంకల ఏలేందర్ ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించినందుకు ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి,బిసి సంక్షేమ సంఘానికి,కురుమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపాడు.నాకు అప్పగించినందులకు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానాని పేర్కొన్నారు.



## మిర్యాలగూడ లో అధికంగా ముస్లింలు ఉన్న నోచుకోని రంజాన్ ప్రభుత్వ ఇఫ్తార్ విందు

మిర్యాలగూడ మార్చి 27:- (వార్త మిర్రర్) ప్రభుత్వ ఇఫ్తార్ విందు మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఈ సారి నోచుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినియోజకవర్గానికి ముస్లిం జనాభాను బట్టి ఇఫ్తార్ నిర్వహించేందుకు రూ.3లక్షల నుండి 5 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గానికి సుమారు రూ. 4లక్షలు కేటాయించారు. నియోజకవర్గంలో మిర్యాలగూడ పట్టణం, మండలం, వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలున్నాయి. నియోజకవర్గ ప్రధాన కేంద్రం మిర్యాలగూడ పట్టణంలోనే నియోజకవర్గ స్థాయిలో విందు ఏర్పాటు చేసే వారు. ఈ సారి అలా కాకుండా మండలాల వారిగా నిధులు కేటాయించి ఏ మండలం అదే మండలంలో విందు నిర్వహించుకునేలా ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన నిధులు మిర్యాలగూడ మండలానికి కేటాయించారు. దీంతో మిర్యాలగూడ పట్టణంలో విందు ఏర్పాటు చేయలేదు. ప్రతి రంజాన్ కు విందు నిర్వహిస్తున్న ప్రభుత్వం మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేశారు. వాస్తవంగా మిర్యాలగూడ పట్టణంలో ముస్లిం జనాభా అధికం. అయినా స్థానికంగా పెట్టుకోకపోవడం శోచనీయమని అవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.అంజద్ ఆన్నారు. రంజాన్ ఇఫ్తార్ విందులు పెట్టడం సరికాదని ఆయన అన్నారు. ఇఫ్తార్ కు కేటాయించే సుమారు రూ.6కోట్ల నిధులతో ముస్లిం యువకులు ఉపాధి, సంక్షేమ పథకాలు అందించాలని పాలకులు అందించాలని ఆయన కోరారు. విందులు వృథా అని నిర్మాణాత్మక పనులు చేపట్టి యువతకు ఉపాధి బాట చూపాలన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం

### జీవన సాఫల్య పురస్కారం తో సత్కరించబడిన వీరమల్ల మాధవి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో యాదాద్రి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా జీవన సౌఫల్య పురస్కారం అందుకున్న వీరమల్ల మాధవి,ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ఆచార్య కట్టా నరసింహారెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న మాజీ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, బండారు శ్రీనివాసు రావు, మాజీ అధ్యక్షులు కరీపే నర్సింగరావు, అధ్యక్షులు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వార్తా మిర్రర్ మోత్కూరు మార్చ్ 27

ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు. తెలంగాణ యువత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించారని లిఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ.. 6 వేల కోట్లతో ప్రారంభించి రాష్ట్రంలోని అర్హులైన యువకులకు 50 వేల నుండి 4లక్షల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారని వివరించారు. ఈ పథకాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ వస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ది పొందనున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్. మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష్ నాయకులు నిమ్మల రమేష్ పాల్గొన్నారు..







## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామి వారి ఒడిబియ్యంతో భక్తులకు అన్న సంతర్పణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 27 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామివారి ఒడిబియ్యం వండి భక్తులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. దీనిలో భాగంగా దేవస్థాన కమిటీ స్వామివారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు అన్నసంతార్పణ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయం అద్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం,ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్,గౌరవ అధ్యక్షుడు గుజ్జులా సురేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, బడుగు మాణిక్యం,కమిటీ సభ్యులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శ్రీను, ఉదరి శ్యామ్,ఎలుకరాజు మల్లేష్ (నాగరాజు),కానుగు శేఖర్,తూర్పునూరి మల్లేష్ గౌడ్,తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,నకరకంటి శ్రీశైలం, చెవగొని మహేష్ గౌడ్,ఉయ్యాల పల్లవి,బడుగు పద్మ, ఉదారి యాదయ్య,నల్ల గణేష్ యాదవ్, మరియు అన్నదానం పోషకులు ప్రియాంక హాస్పటల్ శ్వేత ప్రియాంక సుధీర్,బాల్యం వెంకటచలపతి, నాంపల్లి శ్రీను, ఉదరి మరయ్య, చెవగొని రమేష్ గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయం అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.